తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
17 మార్చి 2026
పేజీలు : 12
Follow :

# సీఎం పర్యటనకు పగడ్బందీ ఏర్పాట్లు

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి : జిల్లా కలెక్టర్





నంగునూరు, మార్చ్ 16 (జనం సాక్షి)
ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి ఏర్పాట్లను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఏర్పాటు చేసిన టీజి ఆయిల్ ఫెడ్ ఆయిల్ ఫామ్ పరిశ్రమను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి 22 ఆదివారం రోజు ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం ఆయిల్ ఫామ్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిపి సాధన రష్మీ పెరుమాళ్ లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హెలికాప్టర్ (చాపర్) ద్వారా పరిశ్రమ వద్దకు చేరుకుంటారని, అదే రోజు జిల్లా జైలు భవనాన్ని కూడా ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక తదితర శాఖలచే 120 స్టాళ్లను ఏర్పాటు చేసి మార్చి 20. 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ఆవరణలో రైతు మహోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మిగతా4లో

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా




మహబూబ్ నగర్ బ్యూరో మార్చి16 (జనం సాక్షి ) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను ప్రాధాన్యత నిచ్చి పెండింగ్ లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 165 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవించారు జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి ఎండార్స్ చేస్తూ ఫిర్యాదులు పరిష్కారం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సి.ఎం.కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు,ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు అందిన పెండింగ్ ఫిర్యాదులు శాఖల వారీగా సమీక్షించారు. మూడు నెలల కు మించి పెండింగ్ లో నున్న ఫిర్యాదులు అన్ని వెంటనే పరిష్కరించాలని,గత ప్రజావాణి లో కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జిల్లా పరిషత్ సిఈ.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, ఆర్డీఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో అభిమన్యు రెడ్డి

రాజాపూర్, మార్చి 16(జనంసాక్షి) :
మండలకేంద్రంలో మదీనా మజీద్ లో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా మైనార్టీ సోదరులు రాజాపూర్ ఉప సర్పంచ్ రేష్మ నాజీమ్ బేగ్ , సయ్యద్ తాహెర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొని ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం సోదరులందరికీ పండ్లు తినిపించి, భోజనాలు వడ్డించి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు అంకుటిత దీక్షతో రంజాన్ మాసం నెల రోజులు కఠినమైన ఉపవాస దీక్షను చేస్తారని, తమ కోరికలను నెరవేర్చాలని అల్లాను ప్రార్థిస్తూ ఐదు పూటలా నమాజ్ ప్రార్ధనలు చేస్తారని,శాంతి సామరస్యాలకు, సోదర భావానికి, త్యాగనిరతికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, ముస్లిం సోదరులందరూ శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, సోదర భావంతో మెలగాలని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ , మాజీ ఎంపిపి హన్మగాళ్ల నర్సింహులు , మాజీ ఎంపిపి సుశీల రమేష్ నాయక్ , శ్రీశైలం యాదవ్ , యాదగిరి , అల్తాఫ్ బేగ్ , గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్స్, బిఆర్ఎస్ పార్టీ మండల పలువురు నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# వాణిజ్యకేంద్రల్లో సోదాలు

మహబూబ్ నగర్ రూరల్ మార్చి 16 (జనం సాక్షి ); జిల్లాలో పౌర సరఫరాల శాఖ డి.టి.లు,అధికారులు, పోలీస్ శాఖ ఎస్. ఐ/ సి. ఐ లతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన టీమ్ లు సోమవారం బాలా నగర్,నవాబ్ పేట మండలాల్లో రెస్టారెంట్ లు,హోటల్ లు వాణిజ్య సంస్థలలో తనిఖీ లు చేశారు. మిగతా2లో

# పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నవజాత శిశువుల తల్లులకు యెన్నం హెల్త్ కిట్లు, హెల్త్ కార్డుల పంపిణీ

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి16 (జనం సాక్షి ) మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకున్న మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి యెన్నం హెల్త్ కిట్లు మరియు యెన్నం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. మిగతా8లో



# రంజాన్ తోఫా పంపిణీ చేసిన కౌన్సిలర్ అల్మూరి పావని

మక్తల్, మార్చి 16 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో రంజాన్ పండుగ పురస్కరించుకొని మైనారిటీ సోదరీమణులకు రంజాన్ తోఫా ల పంపిణీ చేసినట్లు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్మూరి పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 16వ వార్డు లో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, స్థానిక నాయకుల చొరవతో 35 మంది లబ్ధిదారులకు రంజాన్ తోఫా లను అందించామని అన్నారు. 16వ వార్డులో అందరు నాయకులు ఏకతాటిపైకి వచ్చి తనను గెలిపించారని, అందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అభివృద్ధి లో సైతం కలిసి కట్టుగా ముందుకు వెళతామని తెలిపారు.
చిన్నవయస్కురాలినని, సీనియర్ నాయకులు దిశా నిర్దేశం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్ కుమార్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్మూరి రవికుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, అస్మోద్దీన్, రంజాన్, ఆనంపల్లి రమేష్, వల్లంపల్లి మధు, ప్రవీణ్, గురురాజ్, మహమ్మద్, బాసిత్, వల్లిద్దీన్, రాజశేఖర్, సయ్యద్ సలీం, రహీం, అమ్రేష్, అత్తర్, గఫర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న ఉప్పల వెంకటేష్

కల్వకుర్తిరూరల్,మార్చ్ 16,(జనంసాక్షి): కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలం, గుండూరు గ్రామానికి చెందిన బోడా క్రాంతి, తండ్రి బీరప్ప అనారోగ్యాలతో బాధపడుతూ అకాల మరణం చెందారు. మృతుని పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా క్రాంతిఅబ్బాయి పూర్తి చదువు బాధ్యతను తాను తీసుకుంటానని గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం సోమవారం రోజు సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం 6 వ తరగతి ఫీజుని చెల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, దారమోని గణేష్,శివప్రసాద్ పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణి



అయిజ (జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రంజాన్ మాసం సందర్భంగా, ముస్లిం సోదరీ సోదరీమణులకు తోఫాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో 19 వార్డ్ మాసూమ్ పీర్ దర్గాలో మత పెద్ద సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ముస్లిం రంజాన్ పవిత్ర మాసంలో ఉపవా సాలు ఉండే ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు సహాయంగా రంజాన్ తోఫాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి,కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి. ముస్లిం కుటుంబ సభ్యులకు మత పెద్దలకు రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాజు నారాయణ, ఖాజా, సాంబశివుడు, తుపత్రాల పాండురంగ ,కొండ, లక్ష్మన్న ,,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు ,కాంగ్రెస్ యూత్ లీడర్ కురువ వీరేష్ పాల్గొన్నారు.

## పట్టణంలోని ప్రతి వాణిజ్య సముదాయం ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి**

నాగర్ కర్నూల్, మార్చి 16 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని దుకాణాలు, కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్, హాస్పిటల్స్, హోటల్స్ సహా అన్ని వ్యాపారాలు మార్చి 31లోగా ట్రేడ్ లైసెన్స్ పొందాలి. గడువు దాటితే ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు 25శాతం పెనాల్టీ విధింపు, జూలై 1 నుంచి 50శాతం పెనాల్టీతో పాటు షాపులను సీజ్ చేసే అవకాశం వ్యాపారులు ముందుగా ట్రేడ్ లైసెన్స్ తీసుకుని పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి, మరిన్ని వివరాలకు తిరుపతయ్య 9550942030, సతీష్ 9160000647 ను సంప్రదించవచ్చు.




## ప్రజావాణి ఆర్జీలను వేగంగా పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో మార్చ్ 16 జనం సాక్షి
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 34 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య కేంద్రల్లో సోదాలు

ఈ తనిఖీల్లో బాగంగా డొమెస్టిక్ సిలిండర్ లను వాణిజ్య పరంగా వినియోగిస్తున్న వాణిజ్య సంస్థలపై 22 కేసులు నమోదు చేసి 29 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా హన్వాడ గండీడ్,ముహమ్మదా బాద్ మండలాల్లో కూడా పౌర సరఫరాల శాఖ,పోలీస్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి 18 కేసులు నమోదు చేసి అక్రమంగా వినియోగిస్తున్న 24 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు గృహ అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లు కొరత లేదని, సోషల్ మీడియా వాట్సప్ లో ప్రచారం చేస్తున్న వదంతులు నమ్మవద్దని,గ్యాస్ డీలర్ దగ్గర ఆన్ లైన్,వాట్స్ అప్ ద్వారా బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఆరు గ్యారెంటీలకు చట్టబద్దత తీసుకురావాలి : బిజెపి




కృష్ణ మార్చి 16 (జనం సాక్షి):కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ప్రభుత్వ చట్టబద్దత తీసుకురావాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సేవ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సోమవారం బీజేపీ క్రిష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో నల్లే నర్సప్ప అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి విస్మరించిన సందర్భంగా వెంటనే హామీలు అమలు చేయాలనీ క్రిష్ణ మండల కేంద్రంలోని తహసీల్దార్ శ్రీనివాస్ కు మెమోరాండం సమర్పించారు.
కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జి శ్రీనివాస్ లు,ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్,చేగుంట సర్పంచ్ సంజీవ్ రెడ్డి గౌడ, ఉపసర్పంచ్ విజయ్ గౌడ, మండల ఉపాధ్యక్షులు డీకే కిష్టప్ప, మాజీ సర్పంచ్ గుంతల్ హన్మంత్రాయ, సీనియర్ నాయకులు జెంసేర్ నర్సింగప్ప, నర్సింహా చారి,కార్యదర్శి గురుపు మల్లేష్,టీ బాలరాజ్,మాజీ ఉపసర్పంచ్ లు బి శంక్రప్ప, కుమ్మరి తిమ్మప్ప,నల్లే సాయిబాన్న, తాయప్ప గౌడ్,జింకల్ నాగప్ప, మాల దేవిందరప్ప,బాలు,బూత్ అధ్యక్షులు పంతిగి చిన్న,మనివర్ధన్, జనార్దన్ గౌడ్, అలిగేరి శివాజీ,పల్లె రమేష్,జాల తిప్పయ్య, కున్సీ కర్రెప్ప, కంద్రాయ్ రాజు, కావాలి బస్వరాజ్,గుండెల మహేష్ పాల్గొన్నారు.

## వింజపల్లి గ్రామంలో దోమల నివారణ చర్యలు

కోహెడ మార్చి 16 (జనంసాక్షి)
మండలంలోని వింజపల్లి గ్రామం లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 90 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా వింజపల్లి గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకుని "దోమల ఫాగింగ్ మెషిన్" ద్వారా గ్రామంలోని అన్ని వార్డుల్లో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అన్నాడి శ్రీజ -- జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగనవేని వెంకటస్వామి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో గాలికుంటు టీకాల శిబిరం



మల్దకల్ మార్చి 16(జనంసాక్షి)మండలంలో పశు వులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మల్దకల్ మండలంపెద్దపల్లి గ్రామంలో సోమవారం ఉచిత గాలికుంటు వ్యాధినివారణ టీకాల శిబిరం సర్పంచ్ అల్వాల్ శిరీష రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. పాల్వాయిపశు వైద్య అధికారిని డా ఉష మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశు వుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చొంగ కారటం,పశువు మేత తినకపోవటం,జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. నోరు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి,అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన పశువులు మేత, నీరు తీసుకోక నిరసించి చనిపోతాయన్నారు.గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 54 గోజాతి పశు వులకు,28 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు.సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అన్నారు. రోగాల బారి నుంచి తమ పశువులను రక్షించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా చేపట్టిన ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ లక్ష్మీ నరసింహ,పశు వైద్య సిబ్బంది మధు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీ రూ.600 ఇవ్వాలి : సిపిఎం

నాగర్ కర్నూల్, మార్చి 16 (జనంసాక్షి): ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న దగ్గర కనీసం మౌలిక సదుపాయాలు లేవని కనీస వసతులు కరువాయాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి అశోక్ అన్నారు. బిజినపల్లి మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 307 రూపాయల ఫిక్స్ కూలి ఇస్తున్న ప్రభుత్వం కూలీలకు కల్పించాల్సిన ఇతర సౌకర్యాలు ఏవి కూడా కల్పించడం లేదని అన్నారు. గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు వెంటనే వేయాలని విజ్ఞప్తి చేశారు వి బి జి రామ్ పేరు మారుస్తూ, ఎన్ఆర్ఈజీఎస్ లు పూర్తిగా లేకుండా చేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించి పథకాన్ని చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. పార్టీ మండల కార్యదర్శి హనుమంతు, మల్లేష్, రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ

గద్వాల నడిగడ్డ,మార్చి 16 (జనం సాక్షి)
తెలంగాణలోని క్రీడా పాఠశాలలలో నాలుగవ తరగతిలో ప్రవేశాల ఎంపిక కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వివిధ ఈవెంట్స్ లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డివైఎస్ఓ క్రిష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల ఇండోర్ స్టేడియంలో 17-3-2026 నుంచి 26-3-2026 వరకు పది రోజులపాటు ఉదయం 6.30 నుండి 8.00 వరకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



## కల్వకుర్తి బస్టాండులో అంబలి కేంద్రాన్ని,చలివేంద్రం ప్రారంభించిన ఉప్పల వెంకటేష్

కల్వకుర్తిరూరల్,మార్చి 16,(జనంసాక్షి):-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో అంబలి కేంద్రముప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఆర్యవైశ్యులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### కలెక్టర్ ప్రతీక్ జైన్

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి16(జనం సాక్షి):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.కలెక్టర్ గా సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



మల్దకల్ మార్చి 16(జనంసాక్షి)
పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్రబిజెపి పార్టీ జిల్లా బిజెపి పార్టీ ఆదేశానుసారం ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కరీంకి వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం హామీలు మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు,ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మి,పేదల గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా,భూ సమస్యల,పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. వృద్ధాప్య వితంతు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్ అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు,మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేకమంది వృద్ధులు వికలాంగులు,ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు అర్హులైన అభ్యర్థులందరికీ దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు మంజూరు చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము.పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బి తిరుపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు,జిల్లా కార్యదర్శి దామ నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఏవీ రెడ్డప్ప,గవ్వల నర్సింహులు లక్ష్మీనారాయణ,రాంబాబు శివప్రసాద్,విజయ్,నాగరాజు, వాసురెడ్డి,పెద్దొడ్డి కృష్ణారెడ్డి బలరాం,రమేష్,గోవిందు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీలను వెంటనే అమలు చేయాలి

### ఉప తాసిల్దార్‌కు వినతి

మిడ్జిల్. మార్చి16: (జనం సాక్షి)
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉప తహసీదార్ రవికాంత్ కు ప్రజావాణి లో వినతి పత్రం అందజేశారు.
అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు. దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల శాఖ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి.తో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.





## ఉత్తమ సేవలకు డాక్టర్ ప్రధానం

మహబూబ్ నగర్ రూరల్ మార్చి 16 (జనం సాక్షి) : సోషల్ సర్వీస్‌లో పీహెచ్డీ చేసిన మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం పారుపల్లి గ్రామానికి చెందిన ధర్మకామ్లేకర్ నరేందర్ జీకి ఇంటర్నే షనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టరేట్ ను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మండలంలో విద్యారంగంలో పేద విద్యార్థులకు శ్వేత విద్యా మందిర్ ఉన్నత పాఠశాల నుంచి ఇప్పటివరకు అందిన సేవలను గుర్తించి బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును 2026 ప్రదానం చేశారు. ఈ అవార్డును 25 సంవత్సరాలుగా అందించిన సేవలకు గుర్తింపుగా అందించారు. ఈ అవార్డు రావడం పట్ల గ్రామ సర్పంచ్ రాజా రఘుపతి రెడ్డి, ఉప సర్పంచ్ శివ ప్రకాష్, మండల విద్యాశాఖాధికారి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సుమారు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, ప్రజలు నరేందర్ జీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ

- హాజరైన ఎంపీడీవో



మాగనూర్ (జనం సాక్షి): ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గేసి భూమి పూజ చేసిన ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఏడుకొండలు.. మాగనూరు మండలం అడవి సత్యవార్ గ్రామపంచాయతీ పరిధిలోని పెగడ బండ గ్రామములో మూడు(3) ఇళ్లకు భూమి పూజ చేసి ప్రారంభించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, శివరాం రెడ్డి, రాము, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన యువ కాంగ్రెస్ నాయకులు

మిడ్జిల్. మార్చు 16;( జనం సాక్షి)
యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ భాను. మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి.ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరగబోయే ఎటాక్ బోల్. భారత వ్యతిరేక యుఎస్ ట్రేడ్ డీల్. కు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీకి తరలివెళ్లిన,మిడ్జిల్ మండల అధ్యక్షుడు గోదా కృష్ణ యాదవ్. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,నవాబుపేట మండల అధ్యక్షుడు నీలకంఠం,రాజాపూర్ మండల అధ్యక్షుడు గణేష్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇర్ఫాన్,తదితరులు వెళ్లడం జరిగింది.



# సీఎం పర్యటనకు పగడ్బందీ ఏర్పాట్లు



రైతు మేళా కు ప్రతీ రోజు 3 వేల నుండి 5 వేల మంది రైతులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి తాగునీరు, భోజన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని డీపీఓకు సూచించారు. వైద్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో నిబంధనలకు అనుగుణంగా చేయాలని సూచించారు.ఫ్యాక్టరీ ప్రారంభం సందర్భంగా భారీ బహిరంగ సభకు దాదాపు 6 వందల బస్సుల ద్వారా సుమారు 30 వేల మంది కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి తగిన తాగునీరు సరఫరా చేయడంతో పాటు, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే సమగ్రంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ ముందుగానే తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాజాత ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బంది అందరూ పోలీస్ శాఖ ద్వారా జారీ చేసే ఐడీ కార్డులు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మీడియా ప్రతినిధుల కోసం కూడా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పార్కింగ్ స్థలాల్లో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని లైవ్ సపోర్ట్‌తో పాటు అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం హెలిప్యాడ్, హెలిప్యాడ్ నుండి సభాస్థలికి ఇతర ఏర్పాట్లను, ఆర్టీసీ బస్సులు, అధికారులు, విఐపీ ల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు కుశాల్కర్, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, వ్యవసాయ, ఉత్యానవాన, పశు సంవర్ధక, పంచాయతీ, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి, సమాచార పౌర సంబంధాలశాఖ, ఆయిల్ ఫెడ్, ఫైర్ సేఫ్టీ, విద్యుత్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారమే వరకు పోరాటం ఆగదు : సుగుణ భాయ్



వీపనగండ్ల, మార్చి 17 (జనం సాక్షి) వీపనగండ్ల మండల పరిధిలోని అంగన్వాడి ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో చలో ఇందిరా పార్క్ కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే.అంగన్వాడి ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులో నిర్వహించే ధర్నా కోసం వెళ్తున్న అంగన్వాడీ టీచర్లను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయుల అధ్యక్షురాలు సుగుణ భాయ్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నా కోసం వెళ్తున్న మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదని కాదని అన్నారు. అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని సమస్య పరిష్కారమయ్యేంతవరకు పోరాటం ఆగదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## పన్నులు చెల్లించి సహకరించాలి

మున్సిపల్ కమిషనర్



నారాయణపేట మార్చి16 (జనం సాక్షి) నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రజలందరూ తమ యొక్క ఆస్తి పన్ను, నీటి పన్ను వ్యాపార పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఆస్తి పన్ను నీటి పన్ను వ్యాపార లైసెన్సు పనులను వసూలు చేయుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అధిక మొత్తంలో బకాయి ఉన్న ఆస్తి పన్నును వసూలు చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరము మరో 15 రోజుల్లో ముగుస్తున్నందున తమ యొక్క ఇంటి యొక్క ఆస్తి పన్నును నీటి పనులను అదేవిధంగా వ్యాపార పనులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ లు సందీప్ శివకుమార్ వాట్ ఆఫీసర్లు సుభాని తిప్పన్న బిల్ కలెక్టర్లు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవాలయంలో సుహాసిని రెడ్డి పూజలు

శివ్వంపేట మార్చి 16 జనంసాక్షి : శివంపేట మండలం మగ్దుంపూర్ గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ లు హాజరై భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం లో స్వామివారిని దర్శనం చేసుకొని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుడి దయతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, రైతన్న కళ్ళల్లో ఆనందం చూడాలని దేవ దేవుడిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వేలం పాట ఆదాయం రూ. 6.55 లక్షలు

గతం కంటే 1.26 లక్షలు అదనం

పాపన్నపేట, మార్చి 16 (జనంసాక్షి) : పాపన్నపేట గ్రామపంచాయతీ కి గతం కంటే రూ. 1.26 లక్షల ఆదాయం అదనంగా సమాకూరింది. సోమవారం పాపన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో తైబజారు కై అధికారులు వేలం పాట నిర్వహించారు. రూ. 6.55.000 లకు దున్న శివ గౌడ్ ఈ హక్కుని పొందారు. గత సంవత్సరం రూ. 5.29 లక్షల ఆదాయం వచ్చింది . కాగా ప్రతి బుధవారం ఇక్కడ సంత (అంగడి) పెద్ద ఎత్తున జరుగుతుంది. ఎంపీవో శ్రీశైలం,గ్రామపంచాయతీ కార్యదర్శి నయీమ్,సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,ఉప సర్పంచ్ సద్దామ్ హుస్సేన్ పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లన్న అగ్నిగుండాలు





**అత్యంత కీలక ఘట్టం**
**అగ్నిగుండాలతో ముగిసిన**
**జాతర బ్రహ్మోత్సవాలు**
**హాజరైన శ్రీశ్రీశ్రీ 108**
**శివశంకర శివచార్య సెడెం**
**మఠదీశ్వరుడు కర్ణాటక**
**భక్తి శ్రద్దలతో కొమురవెల్లిలో**
**అగ్నిగుండాలు**

**అత్యంత కీలక ఘట్టం**
**అగ్నిగుండాలతో ముగిసిన**
**జాతర బ్రహ్మోత్సవాలు**
**హాజరైన శ్రీశ్రీశ్రీ 108**
**శివశంకర శివచార్య సెడెం**
**మఠదీశ్వరుడు కర్ణాటక**

కొమురవెల్లి: (జనం సాక్షి)
సిద్దిపేట జిల్లా  కొమరవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో
ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా స్వామివారు,అమ్మవార్లను ఊరేగింపుగా వాయిద్యాలతో వేదగోషాల నడుమ  తోటబావి వద్దగల కల్యాణ వేదిక ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలను ఉంచి, ముందుగా ఘణపతి పూజ, గౌరీపూజ,అఖండదీపారాధన, నవగ్రహా, జగద్గురు పంచాచర్య, దిక్పలక ప్రధాన కలశస్థాపన, భద్రకాళి, వీరభద్ర సుంకుపూజ అనంతరం అగ్నిగుండాల ప్రజ్వలాన చేశారు.
కొమురవెల్లి మల్లన్న ఆలయ బ్రమ్మోత్సవాలలో అత్యంత కీలక ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం. అంతకుముందు ఐదు రకాల సమీదలు రాగి, జువ్వి, మామిడి, మర్రి, నేరేడు చెట్ల నుంచి కర్రలు (సమీదల)ను సుమారు 6 క్వింటాలు తెచ్చి నిప్పులుగా చేసి,శాస్త్రోక్తంగా వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం వేద పర్యవేక్షకులు శ్రీ 108 శివశంకర శివచార్య సెడెం మఠధీశ్వరుడు కర్ణాటక స్వామిజీ
  పర్యవేక్షణలో తోటబావి కల్యాణ మండపం ప్రాంగణంలో
అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా హాజరయ్యారు. ముందుగా మహాస్వామి కి మహాదేవుని వినయ్ కుమార్ పాదపూజ చేసి వీరభద్రుని ఖడ్గం ధరించి అగ్నిగుండాలు దాటగా,తదనంతరం భక్తులు అగ్నిగుండాలు ధాటి పునీతులయ్యారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ కృష్ణ ప్రసాద్, చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి, ధర్మకర్తలు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ఎలుగుల మల్లేశం ఏఈఓ లుసుదర్శన్,బుద్ది శ్రీనివాస్ ప్రధాన అర్చకులు మల్లికార్జున్,అర్చకులబృందం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
అగ్నిగుండాలకు పటిష్ట బందోబస్త్:
బ్రమ్మోత్సవాలలో భాగంగా అగ్నిగుండాల కార్యక్రమం అత్యంత కీలక ఘట్టమని హుస్నాబాద్  సదానందం  అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ఆదేశాల మేరకు చేర్యాల సీఐ  బానోతు రమేష్,కొమురవెల్లి ఎస్ఐ టీ మహేష్ తో పాటు సుమారు 4 వందల మంది పోలీసు లు ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తూ భక్తులకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా బొందోబస్తు నిరహించమన్నారు.
సిద్దిపేట జిల్లా  కొమరవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు.
అందులో భాగంగా స్వామివారు,అమ్మవార్లను ఊరేగింపుగా వాయిద్యాలతో వేదగోషాల నడుమ తోటబావి వద్దగల కల్యాణ వేదిక ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలను ఉంచి, ముందుగా ఘణపతి పూజ, గౌరీపూజ,అఖండదీపారాధన, నవగ్రహా, జగద్గురు పంచాచర్య, దిక్పలక ప్రధాన కలశస్థాపన, భద్రకాళి, వీరభద్ర సుంకుపూజ అనంతరం అగ్నిగుండాల ప్రజ్వలాన చేశారు.
కొమురవెల్లి మల్లన్న ఆలయ బ్రమ్మోత్సవాలలో అత్యంత కీలక ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం. అంతకుముందు ఐదు రకాల సమీదలు రాగి, జువ్వి, మామిడి, మర్రి, నేరేడు చెట్ల నుంచి కర్రలు (సమీదల)ను సుమారు 6 క్వింటాలు తెచ్చి నిప్పులుగా చేసి,శాస్త్రోక్తంగా వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం వేద పర్యవేక్షకులు శ్రీ 108 శివశంకర శివచార్య సెడెం మఠధీశ్వరుడు కర్ణాటక స్వామిజీ
  పర్యవేక్షణలో తోటబావి కల్యాణ మండపం ప్రాంగణంలో  అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా హాజరయ్యారు. ముందుగా మహాస్వామి కి మహాదేవుని వినయ్ కుమార్ పాదపూజ చేసి వీరభద్రుని ఖడ్గం ధరించి అగ్నిగుండాలు దాటగా,తదనంతరం భక్తులు అగ్నిగుండాలు ధాటి పునీతులయ్యారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ కృష్ణ ప్రసాద్, చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి, ధర్మకర్తలు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ఎలుగుల మల్లేశం  ఏఈఓ లుసుదర్శన్,బుద్ది శ్రీనివాస్ ప్రధాన అర్చకులు మల్లికార్జున్,అర్చకులబృందం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
అగ్నిగుండాలకు పటిష్ట బందోబస్త్:
బ్రమ్మోత్సవాలలో భాగంగా అగ్నిగుండాల కార్యక్రమం అత్యంత కీలక ఘట్టమని హుస్నాబాద్  సదానందం  అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ఆదేశాల మేరకు చేర్యాల సీఐ  బానోతు రమేష్,కొమురవెల్లి ఎస్ఐ టీ మహేష్ తో పాటు సుమారు 4 వందల మంది పోలీసు లు ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తూ భక్తులకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా బొందోబస్తు నిరహించమన్నారు.



## మల్లన్న స్వామి ఆశీస్సులతో చల్లగా ఉండాలి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- జానకంపేటలో ఘనంగా మల్లన్న జాతర**



అమీన్పూర్, మార్చి 16 (జనం సాక్షి)
మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జానకంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన  శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే  ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్  పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ పాండు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుని మృతి



 రాయికోడు, మార్చి 16, (జనం సాక్షి) గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాందాపూర్, నల్లమల్లి గ్రామాల శివారు పరిధిలో జరిగింది. రాయికోడు ఎస్సై చైతన్య కిరణ్ కథనం ప్రకారం మృతుడు కర్ణాటకలోని బీదర్ అష్టూరు గుమ్మ ప్రాంతానికి చెందిన సమీర్ పాషా గా గుర్తించినట్లు చెప్పారు. సమీర్ పాష సోమవారం సాయంత్రం నల్లంపల్లి మాందాపూర్ గ్రామాల మధ్యలో రోడ్డుపై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిందన్నారు. సమీర్ భాష అక్కడి కక్కడే మృతిచెందగా  మృతదేహాన్ని  పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్యకిరణ్ తెలిపారు.

## నేడు రాయికోడ్ లో శనిగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



 రాయికోడు, మార్చి 16, (జనం సాక్షి) ఈనెల 17న మండల కేంద్రమైన రైకోడ్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనిగల కొనుగోలు కేంద్రంను ప్రారంభించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాలు ధర 5,875 రూపాయలు ఉంటుందన్నారు. ప్రతి ఎకరాకు 7 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు.
14 శాతం లోపు తేమశాతం ఉన్న చనిగలను మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. వివిధ గ్రామాల్లోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.



# శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఏర్పాట్లు పరిశీలన

సదాశివపేట మార్చి 16(జనం సాక్షి)
ఈనెల 26, ఏప్రిల్ 2న జరగబోయే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్డు,శాస్త్రి రోడ్, పట్టణ పురవీధుల గుండా ఏర్పాటు చేయనున్న వీధిలైట్లు, స్ట్రీట్ లైట్, లైటింగ్ కమాన్ ఏర్పాటులకు సంబంధించిన స్థలాలను మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి లు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో పట్టణంలో ప్రతిఏటా శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు ఫోకస్ లైట్లు, సీరియల్ లైట్లు, లైటింగ్ కమాన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కళావతి, నాయకులు కోడూరు శరత్, తుల్జారాం, భరత్, లోపల కోట హనుమాన్ మందిర్ చైర్మన్ నాగారం శ్రీనివాస్, లోపలి కోట యువత పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**విద్య వైద్యం కోసం మండల కేంద్రానికి రూ. 25 లక్షల నిధులు మంజూరు**

**నిధులు మంజూరుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి**



పుల్కల్, మార్చి 16 ( జనం సాక్షి): మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షలు, 5 లక్షలు సిసి రోడ్డు కు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పనుల నిమిత్తం ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి మండల పరిషత్ సూపర్డెంట్ రాములు, సర్పంచ్ లావణ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ప్రవీణ్, వార్డు మెంబర్లు మన్నె రాములు, చింత నరేందర్, మంగలి రాజు, ఎండి అబిక్, లస్కరి ఆంజనేయులు,లోకేష్, శ్రావణ్ కుమార్, మేతరి పోచయ్య, ఫక్రుద్దీన్, దామోదర్, నర్సింలు డిగంబర్ పాల్గొన్నారు.

# మహిళల ఆత్మస్థైర్యానికి కరాటే పోటీలు దోహదం

**మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్**

సదాశివపేట మార్చి 16(జనం సాక్షి)
మహిళల ఆత్మస్థైర్యానికి కరాటే పోటీలు ఎంతో ఉపయోగపడతాయని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అన్నారు.
కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేలో ఇండియా అస్మిత ఉష్ ఉమెన్స్ రాష్ట్ర స్థాయి లీగ్ 2025-2026 పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన అమ్మాయిలను సోమవారం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ సన్మానించి అభినందించారు. బైంసా నిర్మల్ జిల్లాలో జరిగిన కుంపు కరాటే పోటీల్లో సదాశివపేట పట్టణానికి చెందిన నందిగారి సహస్ర గోల్డ్ మెడల్ సాధించగా, మరో ఇద్దరు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ మెడల్స్ సాధించిన విద్యార్థులతో పాటు వారి



తల్లిదండ్రులను, మాస్టర్స్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు సాజిద్, ముజీబ్, మహమ్మద్ షఫీ, శ్రీనివాస్, వీరశైవ సమాజం జిల్లా సలహాదారుడు అమ్మిశెట్టి జయప్రకాష్, వీర మహేందర్, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, భాస్కర్, మోహన్ పాల్గొన్నారు.

# సొసైటీలో గొడవలు చేయొద్దు : డిఎస్పీ



పాపన్నపేట, మార్చి 16 (జనంసాక్షి) :
సొసైటీ లో ట్రాన్స్ జెండర్లు గొడవలు చేయొద్దని మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. సోమవారం పాపన్నపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా డిఎస్పీ మాట్లాడారు.ఏడుపాయల,వివిధ గ్రామాలలో జరిగే శుభ కార్యక్రమాలలో ఇష్టా రీతిన డబ్బులు డిమాండ్ చేయవద్దన్నారు. పండుగ వాతావరణాన్ని ఘర్షణ వాతావరణంగా మార్చవద్దన్నారు. గౌరవంగా ప్రవర్తించని యెడల చట్టం పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిడబ్ల్యూవో,మహిళా,శిశు సంక్షేమాధికారిణి హేమభార్గవి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మెదక్ గ్రామీణ సిఐ జార్జి,ట్రాన్స్ జెండర్ల ప్రతినిధి అంజలి,వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# మరణించిన రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి



**రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్**

శివ్వంపేట మార్చి 16 జనంసాక్షి : యాసంగి పంటకు రైతులు నాట్లు వేసి మూడు నెలలు గడిచిన ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం రైతు భరోసా చెల్లించలేదని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ హేద్దేవా చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన శివ్వంపేట లో మాట్లాడారు. పతి సంవత్సరం రైతు భరోసా యాసంగి పంట డిసెంబర్ మొదటి వారంలోగా, అలాగే వానకాలం పంట జూన్ మొదటి వారంలోగా ఒకేసారి రైతు ఖాతాలో రైతు భరోసా ప్రభుత్వం జమా చేసి రైతుకు సాయం చేయాలి కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పంట రైతు భరోసా వేసినట్టు మారోక పంట వేయకపోవడం రైతులకు పెట్టుబడి నష్టమే జరుగుతుందని మైసయ్య యాదవ్ అన్నారు. రైతులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు తెచ్చి, పంటకు పెట్టుబడి పెట్టి అధిక వడ్డీలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన పూర్తి స్థాయి రుణమాఫీ చేయకపోవడం, అలాగే మరణించిన రైతులకు రుణమాఫీ వర్తింప జేయాలనీ, సన్నవడ్లకు బోనస్ సకాలంలో చెల్లించకపోవడం, పంట బీమా ఎరువులను అందించకపోవడంతో రైతులకు రేవంత్ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని మైసయ్య యాదవ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం రాక ముందు ఇచ్చిన హామీలను సరైన టైంలో అమలు చేసి రైతు మేలు చేయాలనీ ఆయన కోరారు.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్

**కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి : జిల్లా ఎస్పీ**

గద్వాల నడిగడ్డ,మార్చి 16 (జనం సాక్షి);
ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, సులభంగా పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2026 మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను పరస్పర రాజీ ద్వారా తక్కువ సమయంలో పరిష్కరించుకునే వీలు ఈ వేదిక ద్వారా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.
లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న వివాదాలు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, కుటుంబ సమస్యలు వంటి అనేక అంశాలను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు కోర్టు చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గి, సమయం మరియు వ్యయం రెండూ ఆదా అవుతాయని ఆయన వివరించారు.
అదేవిధంగా లోక్ అదాలత్ ఒక శాంతియుత,రాజీ విధానంలో జరిగే పరిష్కార ప్రక్రియ కావడంతో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ విధానం



ద్వారా కోర్టు కేసులు త్వరగా ముగిసి, ప్రజల్లో పరస్పర సౌహార్ద వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. న్యాయం త్వరగా అందించడంలో లోక్ అదాలత్ ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.
ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేస్తూ, జిల్లా ప్రజలు జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలకు శాంతియుత పరిష్కారం పొందాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# బందారం కన్న మందారం...

## కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం...

## సిద్ధారెడ్డికి అవార్డు పట్ల హర్షించిన అక్షర లోకం..



సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)
ప్రముఖ తెలుగు కవి, రచయిత , తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డిని ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ వరించింది. కేంద్రం సాహిత్య అకాడమీ సోమవారం రోజు 24 భారతీయ భాషలకు సంబంధించిన తన వార్షిక పురస్కారాలను ప్రకటించింది. తెలుగు సాహిత్యానికి సంబంధించి తెలంగాణ ముద్దుబిడ్డ నందిని సిధారెడ్డి కలం నుంచి జాలువారిన కవితా సంపుటి 'అనిమేష' 2025 సాహిత్య అకాడమీ పురస్కారానికి ఎంపికైనది.
కరోనా కాలం నాటి పరిస్థితులను, మానవ సంబంధాలను, ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోకుంటే జరిగే అనర్థాలను ప్రతిబింబిస్తూ ఆయన 19 కవిత లతో సంపుటిని వెలువరించారు. అనిమేష అంటే "రెప్పవాల్చని స్థితి". ప్రపంచాన్ని కంటికి కొనుక్కు లేకుండా చేసిన కరోనా కాలం నాటి వ్యధలను ఆయనని కవిత కావ్యంలో ఆవిష్కరించారు. మనవ జీవితాన్ని సవాల్ చేసిన కరోనా మహమ్మారి పరిణామాలను కళ్ళ ముందు అక్షరీకరించారు.

**ఐదు దశాబ్దాల అక్షర పయనం**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం బందారం గ్రామంలో జన్మించిన నందిని సిద్ధారెడ్డి తండ్రి నర్రా బాల సిద్దారెడ్డి నుంచి వామపక్ష ఉద్యమ స్ఫూర్తిని పొందారు. కళాశాల స్థాయి నుంచి కవిత్వాన్ని రాయడం ప్రారంభించారు. 19 86 సంవత్సరంలో ఆధునిక తెలంగాణ కవిత్వం- వాస్తవికత- అదివాస్తవికత అంశంపై ఆయన సమర్పించిన పరిశోధన పత్రం ఆయనకు డాక్టరేట్ ప్రదానశీ చేయడానికి సహకరించింది. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి పర్యవేక్షణలో ఆయన ఈ ఘనతను సాధించారు. కళాశాల లెక్చరర్ గా ఒకవైపు ఉద్యోగం చేస్తూ తెలంగాణ ఉద్యమాలతో మమేకమయ్యారు. మంజీరా రచయితల సంఘాన్ని, తెలంగాణ రచయిత సంఘాన్ని స్థాపించి తెలంగాణ వ్యాప్తంగా యువ కవులను, రచయితలను ఆయన సాహిత్య ప్రవంతిలోకి తీసుకువచ్చారు. ఐదు దశాబ్దాల ప్రగతిశీల ఉద్యమాలలో ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారు. సిద్దారెడ్డి కలం నుంచి భూమి స్వప్నం , సంభాషణ, ప్రాణహిత , ఒక బాధ కాదు , నది పుట్టుబడి , ఇక్కడ చెట్ల గాలి, నీటి మనసు మొదలగు కవితా సంపుటిలు ప్రవహించాయి. నాగేటి చాల్లల్లా పాటల సంపుటిని ఆయన రాశారు. గత సంవత్సరం నాగటితరం నవలలను వెలువరించారు. జలపాతాలు , రంజనీ స్వరాలు, నాగేటి చాల్లల్లా ఆడియో లు వెలువరించారు. అదేవిధంగా ఊరు తెలంగాణ , కవి దృశ్యం వీడియో లు మనోఫలకం నుంచి దృశ్య రూపాన్ని పొందాయి. ఎన్నో అవార్డులను ఆయన పొందారు. 2017-2020 కాలంలో ఆయన తెలంగాణ రాష్ట్ర తొలి సాహిత్య అకాడమీ చైర్మన్గా వ్యవహరించారు. నందిని సిద్దారెడ్డికి జాతీయ సాహిత్య అకాడమీ అవార్డు రావడం పట్ల కవులు, రచయితలు కళాకారులు హర్షాన్ని ప్రకటించారు.



## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, మార్చి 16 (జనంసాక్షి): పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ నిజాం ఆధ్వర్యంలో స్థానిక మదర్సాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని వారికి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం సౌహార్దం, సహనం, సేవాభావం వంటి గొప్ప విలువలను సమాజానికి తెలియజేసే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. సమాజంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యతతో కలిసి జీవించడం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్స్, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం



శ్రీరంగాపూర్ మార్చి 16 జనం సాక్షి.
శ్రీరంగపురం మండలం జానంపేట గ్రామంలో చాపల మారుతి కుమార్ స్పై వ్యవసాయ డ్రోన్ ఆధ్వర్యంలో ఈరోజు చలివేంద్ర ప్రారంభించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాముడు , మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం విజయవంతం చేయడం జరిగింది.

## గుడ్డి కేంద్రమా గ్యాస్ ఎక్కడ..? : వినూత్న సిపిఐ నిరసన




వనపర్తి బ్యూరో మార్చ్ 16 జనం సాక్షి
దేశంలో గ్యాస్ కొరతతో ప్రతి చోట ఖాళీ సిలిండర్ల క్యూ లైన్లు కనిపిస్తున్నా గ్యాస్ కొరతలేదని కేంద్రం చెబుతోందని, గుడ్డి ప్రభుత్వమా కళ్ళు తెరిచి నిజం చూడాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు.
రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా, గ్యాస్ కొరత లేదని బుకాయిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కళ్ళకు నల్లని గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మాట్లాడుతూ.. పట్టణాలు పల్లెల్లో గ్యాస్ లేక ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. గ్యాస్ బుక్ చేస్తే బుక్ కావడం లేదన్నారు. ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తే అక్కడ క్యూ లైన్లు కనిపిస్తున్నాయన్నారు. గ్యాస్ లేకపోవడంతో కట్టెలతో వంటలు చేస్తున్నారని కొందరు ఎలక్ట్రిక్ స్టవ్ లను కొంటున్నారన్నారు. వంట చెరకు కూడా రేటు పెరిగిందన్నారు. హోటల్లు మేస్ లు కళాశాల క్యాంటీన్లు పలు వ్యాపార సముదాయాలు గ్యాస్ లేక మూతపడ్డాయి అన్నారు. కొన్నిచోట్ల టీ కొట్టు కూడా బంద్ అయ్యాయి అన్నారు. ఇంతటి ఇబ్బందికర పరిస్థితి కల్పిస్తున్న గ్యాస్ కు కొరతలేదని బుకాయించటం దారుణమన్నారు. వంట గ్యాస్ సిలిండర్ కు రూ. 60, వాణిజ్య సిలిండర్ కు రూ. 115 పెంచిందని, ఆ ధరకు కూడా దొరకటం లేదన్నారు. యుద్ధం పేరుతో పెంపును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం వారి భూభాగాలను ఆక్రమించి ముడి చమురు నిక్షేపాలను కొల్లగొట్టేందుకేనని విమర్శించారు. కేంద్రం అమెరికా ట్రంప్ కు లొంగిపోయిందన్నారు. యుద్ధం ప్రభావం తో అన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని సామాన్యుడు కొనలేని పరిస్థితి ఉందన్నారు. భయంకర దాడులతో 1900 మంది మరణించారని 20,000 మంది గాయపడ్డారని వాతావరణం కాలుష్యమై ప్రజలు రోగాల బారిన పడుతున్న అమెరికా ఇజ్రాయిల్ దాడులను నరేంద్ర మోడీ ఖండించడం లేదన్నారు. ఈ వైఖరి దారుణమన్నారు. ఇండియా స్వతంత్రతను నరేంద్ర మోడీ ట్రంప్ కు తాకట్టు పెట్టారన్నారు. అమెరికా దయ పై నెల రోజులు రష్యా సమురు ఇండియా కొనాల్సిన పరిస్థితి వచ్చిందంటే దానికి కేంద్రం వైఫల్యమే కారణమన్నారు. వెంటనే యుద్ధం ఉపసంహరించాలని గ్యాస్ ధరలను తగ్గించాలని, కొరత లేకుండా చూడాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి , పట్టణ కన్వీనర్ జయమ్మ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, శిరీష, జ్యోతి, రూప, సాయి లీల, వెంకటమ్మ, సుప్రియ,కురుమూర్తి, కృష్ణ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా దశావతార బొమ్మల దాతకు ఘన సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

మాగనూర్ (జనం సాక్షి):- అమృతమహోత్సవం మాగనూర్ మండల కేంద్రనికి చెందిన రిటైర్డ్ దండు.నర్సింహులు 75 సంవత్సరాలు జన్మదిన లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మరియు అదేవిధంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పై కప్పు చుట్టూ దశావతార (బొమ్మలు) విగ్రహాలు చేయించిన దాత కు మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ సన్మానించిన మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# అలంపూర్ క్షేత్రంలో భక్తుల మనోభావాలు పరిరక్షించాలి

## దేవాదాయ శాఖ డైరెక్టర్‌ను కలిసిన బ్రాహ్మణ పరిషత్ ప్రతినిధులు

గద్వాల నడిగడ్డ,మార్చి 16 (జనం సాక్షి) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అలంపూర్ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సముదాయాల్లో ఆగమ శాస్త్ర సంప్రదాయాలను కచ్చితంగా అమలు చేయాలని, భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించాలని జోగులాంబ గద్వాల జిల్లా బ్రాహ్మణ పరిషత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు పరిషత్ జిల్లా అధ్యక్షులు కె. మోహన్ రావు హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావును కలసి వినతిపత్రం సమర్పించారు.

**ఆగమ సంప్రదాయాల అమలు అవసరం**

క్షేత్రంలోని వైష్ణవ ఆలయాలైన శ్రీ యోగనారసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, సూర్యనారాయణ స్వామి ఆలయాల్లో ఆయా ఆగమ సంప్రదాయాల ప్రకారం వైఖానస లేదా పాంచరాత్ర అర్చకులను నియమించాలని కోరారు. ప్రస్తుతం కేవలం వైదిక స్మార్త సంప్రదాయం ఉన్నవారికే, అది కూడా ఒకే కుటుంబానికి చెందిన వారికి మాత్రమే అవకాశం కల్పించడం వల్ల ఆలయ విధులు సమర్థవంతంగా సాగడం లేదని తెలిపారు. దీనివల్ల ధనుర్మాస ఉత్సవాలు, తిరుప్పావై పఠనం వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**అసౌకర్యంగా మారిన దర్శన వేళలు**

ప్రస్తుతం అమలులో ఉన్న దర్శన సమయాలు భక్తులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని మోహన్ రావు పేర్కొన్నారు. శ్రీ యోగనారసింహ స్వామి ఆలయం ఉదయం 6 నుండి 7 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుండి 12:30 వరకు, సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు మాత్రమే దర్శనం కల్పిస్తున్నారు. సూర్యనారాయణ స్వామి ఆలయం ఉదయం 7 నుండి 8 గంటల వరకు, మధ్యాహ్నం 12:30 నుండి 1 గంట వరకు, సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు మాత్రమే ఆలయాన్ని తెరిచి ఉంచుతున్నారు.ఇలాంటి పరిమిత దర్శన వేళలు రాష్ట్రంలో మరెక్కడా లేవని, దీని వల్ల భక్తులు ఆలయాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రచారం లోపం నిరాదరణకు గురవుతున్న ఆలయాలు

అలంపూర్ క్షేత్రంలో శక్తిపీఠంతో పాటు అనేక ప్రాచీన ఆలయాలు ఉన్నప్పటికీ, సరైన ప్రచారం లేకపోవడం వల్ల అవి నిరాదరణకు గురవుతున్నాయని తెలిపారు. సామాన్య భక్తులు



నిర్వహించుకునే రూ.50 కుంకుమార్చన సేవలను పునరుద్ధరించాలని కూడా కోరారు. ఇన్చార్జిగా వచ్చిన అధికారులు ఆలయంలో 888 జి ఓ కి ఒక విరుద్ధంగా ఇష్టారీతినా నియామకాలు చేయడం పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా అలంపూర్‌లోని ప్రసాద్ స్కీమ్ భవనంలో భక్తులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలంపూర్ ఆలయాలకు యునెస్కో గుర్తింపు పొందేందుకు దేవాదాయ శాఖ తనవంతు కృషి చేయాలని కోరారు. ఆలయ అధికారులు వెంటనే స్పందించి పీఠాధిపతులు, ఆగమ పండితుల సలహాతో దర్శన వేళలను సవరించి క్షేత్ర పవిత్రతను పరిరక్షించాలని బ్రాహ్మణ పరిషత్ విజ్ఞప్తి చేసింది. ఈ వినతిపత్రం ప్రతులను సంబంధిత దేవాదాయ శాఖ అధికారులకు కూడా పంపినట్లు తెలిపారు.

## శ్రీ రామనవమి నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక



ఊరుకొండ,మార్చ్ 16,( జనం సాక్షి) : ఉరుకోండ మండలంలోని మాధారం గ్రామంలోని ప్రాముఖ్య ప్రాచీన దేవాలయం అయిన శివ పార్వతి సీత రామాంజనేయ దేవాలయం సంబంధించిన ఉత్సవాలు కమిటీ ప్రతి ఏటా శ్రీ రామ నవమికి బ్రహ్మోత్సవాలు, సీత రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. శ్రీరామ నవమి ఉత్సవా లకు సంబంధించి సంబంధించి ఉత్సవ కమిటీని గ్రామస్థుల అందరి అభిప్రాయ మేరకు చైర్మన్ ఎన్నిక, సభ్యుల నియామక జరిగింది.ఈ కమిటీలో చైర్మన్‌గా పాపిశెట్టి చంద్రమోహన్ నీ ఎన్నుకోవడం జరిగింది. సభ్యులుగా 1)రాజేశ్వర్ జి,2)రాముల,3)రాజేందర్ గౌడ్,4)వీర రెడ్డి,5)కిష్టయ్య, 6)ఈశ్వరయ్య,7)ప్రేమ్, 8)హుస్సేన్,9)రాజు గౌడ్,10)బోల్గం దివాకర్ గౌడ్,11)శ్రీనివాస్ రెడ్డి,12) మల్లయ్య,13)నిరంజన్,14)శంకర్ గౌడ్, 15)గణేష్,16) శ్రీను,17)రవీందర్, 18)శ్రీనివాస్,19)వెంకట్ రెడ్డి,20) నరేష్, 21) సురేందర్, 22)నగేష్ ఆలయ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది.

## ఘనంగా ప్రగతి విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్

శ్రీరంగాపూర్ మార్చి 16 జనం సాక్షి. : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు . దీనిలో భాగంగా విద్యార్థులు వారు తయారు చేసుకోవాల్సిన ఫుడ్ ఐటమ్స్ ప్రదర్శిం చారు. .వీటిలో ఆరోగ్యానికి హానికరం లేని, ప్రోటీన్స్ గల ఫుడ్ ఐటమ్స్ తయారు చేసుకుని తెచ్చి కరస్పాండెంట్ కే



సత్యం హెడ్మాస్టర్ జి నరసింహా ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మద్దిలేటి యాదవ్, ఉపసర్పంచ్ కాజా ,వార్డు మెంబర్లు పుష్పలత మరియు పుల్గర్ చర్ల సర్పంచ్ బాలరాజు, ఉపసర్పంచ్ గణపతి ,పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ ,శ్రీనివాస్ ,అనిల్, సునీల్, జై శ్రీ జ్యోతి ,మమతా ,కవిత పాల్గొన్నారు.

# గ్రామసభ తీర్మాణాలపై అధికారులకు పట్టింపు ఏది ?



శివ్వంపేట మార్చి 16 జనంసాక్షి :శివ్వంపేట గ్రామస్తులు పలు సమస్య లను గ్రామసభ దృష్టికీ తీసుకొచ్చారు. శివ్వంపేట గ్రామసభ గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ అధ్యక్షతన, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామ పంచాయతీ లో జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను డంపు చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పేరుకే మేజర్ పంచాయతీ అనీ డంప్ యార్డ్ లేకపోవడంతో చెత్త సేకరణ జరగక పరిశుద్ధ్య లోపం ఏర్పడిందని, దీంతో గ్రామ ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి, గ్రామపంచాయతీకి డంపింగ్ యార్డ్ స్థలం కేటాయించాలని, వివాదం లేని ప్రభుత్వ భూమి కేటాయించాలని, స్థానిక తహసీల్దార్ కమలాద్రి కీ వినతి పత్రం ఇచ్చిన, నర్సాపూర్ ఆర్డిఓ దృష్టికి కూడా తీసుకువెళ్లిన ప్రయోజనం లేదా అనీ వారు ప్రశ్నించారు. స్థలం కేటాయించకపోతే తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామన్నారు. అలాగే బెల్ట్ షాపులు తొలగించాలని గత గ్రామసభలో తీర్మానం చేసిన ఎక్సైజ్ అధికారులకు పట్టింపు లేదని పంచాయతీ పాలకవర్గం వాపోయింది. అలాగే ఆర్ఎంపీ డాక్టర్లు స్థానికంగా ఉండాలని గ్రామసభలో మరో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముయ్యడి ముత్యాలు, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, కొవ్వూరి యాదగిరి, శేరిపల్లి నరేష్, కిషన్, ఈ. రాజు, డి. కృష్ణ, అధికారులు, గ్రామస్తులు, నాయకులు ముద్దగళ్ళ లక్ష్మి నరసయ్య, జంగం వెంకటేష్, ఇసుగారి అరుణ్, బిజిలిపూర్ సత్తయ్య ఉన్నారు.

## రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..



పటాన్చేరు మార్చి16(జనంసాక్షి) తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు దక్కడం నమ్మకానికి దక్కిన గౌరవం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ గుండ్ల మహేందర్ రెడ్డి, ఇస్నాపూర్ కౌన్సిలర్ సంగనగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. మహబూబ్ నగర్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే “ఆరోగ్య మహబూబ్ నగర్”గా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేస్తూ, ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రసవం అనంతరం తల్లులు, శిశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన యెన్నం హెల్త్ కిట్లు మరియు యెన్నం హెల్త్ కార్డులను అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోస్గి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు



# ఇంద్రకల్ పాఠశాలకు రంగులు వేసిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

నాగర్ కర్నూల్, మార్చి 16 (జనంసాక్షి): తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మూడవరోజు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బంగారమ్మ ప్రారంభించారు. విద్యార్థులు స్వయంగా పాఠశాలకు వివిధ రంగులు వేసి సుందరీ కరణ చేశారు. పాఠశాల ఆవరణను విద్యార్థులందరూ స్వచ్ఛభారత్ లో భాగంగా శుభ్రపరచారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు. రైతులకు గ్రామస్తులకు పోషక విలువలు తెలియటకు తృణధాన్యాలతో



ప్రత్యేక వంటకాలు చేసే విధానాన్ని, వండిన పదార్థాలలో కూడా పోషకాలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల స్వయంగా వారికి చిప్స్ తయారీ, మినిట్స్ లడ్డు, జొన్న అప్పలు, రాగి లడ్డు, డ్రైఫ్రూట్ లడ్డు తయారు చేసే విధానం చూపించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకల్లో ఉన్న ఆహార పదార్థాన్ని నిత్య ఆహారంలో భుజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ప్రొఫెసర్ ఎన్. నవత, వి. శ్రీరమ్య ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం ఆకర్ష్, సుస్మిత, శంకర్, నిధి, స్వాతి, రామకృష్ణ, శరణ్య, పద్మజ, పూజిత, సంధ్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థి బృందాలు పాల్గొన్నారు. సర్పంచ్ మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ సందీప్, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

## మక్తల్ ఏరియా కార్యదర్శి పి ఆంజనేయులు

మాగానూర్ (జనం సాక్షి): అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మార్చి 16న సోమవారం రోజు చలో హైదరాబాదు బయలుదేరుతున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టులకు పాల్పడుతోందని సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూరు ఆంజనేయులు విమర్శించారు . సోమవారం తెల్లవారుజామున నారాయణపేట జిల్లాలోని మక్తల్ , మద్దూర్, నారాయణపేట ప్రాజెక్టుల పరిధిలో ఉన్న మాగనూరు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్ల ఇండ్ల దగ్గరికి వెళ్లి అక్రమంగా అరెస్టులకు పాల్పడడం దారుణమని విమర్శించారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస వేతనం 18 వేల రూపాయలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ బదులతో సమానంగా వేసవి ఒంటి పూట అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తామని శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించడం అట్లనే ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు ఇచ్చే విషయం ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలపడం అంగన్వాడీల విజయమన్నారు . అయితే ముఖ్యమైన సమస్యలైనా కనీస వేతనము, అట్లనే అంగన్వాడీలా ఉనికికే ప్రమాదం కలిగించే ప్రీ ప్రైమరీ స్కూలు బయటి వారికి అప్ప చెప్పడం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయడం ,రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలకు పెంచడం తదితర ముఖ్యమైన సమస్యలు పరిష్కారం చేసే విషయంలో ప్రభుత్వం మాట్లాడకపోవడం అన్యాయం అన్నారు. తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడి టీచర్లను హెల్పర్లు ను సిఐటియు నాయకులను పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నారాయణపేట జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, మాగనూరు మండల అధ్యక్షురాలు రామలింగమ్మ, పాల్గొన్నారు.

# డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) సిద్దిపేట జిల్లా కు చెందిన ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం వరించింది.. ఆయన "కరోనా" ఉపద్రవ కాలంలో రచించిన అనిమేష దీర్ఘకవితా సంపుటికి వచన కవిత్వం విభాగంలో ఈ అవార్డు లభించింది. డాక్టర్ నందిని సిధారెడ్డి స్వగ్రామం సిద్దిపేట జిల్లా కొండపాక మండలం బందారం..1955 డిసెంబర్ 6న ఆయన జన్మించారు. తండ్రిపేరు బాలసిద్ధారెడ్డి, తల్లిపేరు రత్నమాల. భార్య పేరు మల్లీశ్వరీ.. కూతురు వీక్షణ..ప్రాథమిక విద్య బందారం, వెల్కటూరు, దుద్దెడ, ఉన్నత విద్య సిద్దిపేట లో చదివారు.. సిద్దిపేట డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించారు, ఉస్మానియా యూనివర్సిటీలో ఎం ఏ తెలుగు పీజీ విద్యను పూర్తి చేశారు.ఆధునిక తెలుగు కవిత్వం లో సూర్యుడు అనే అంశం పై 1981 లో ఎంఫిల్ చేశారు. "ఆధునిక కవిత్వం – వాస్తవికత – అధివాస్తవికత " అనే అంశం పై ఉస్మానియా యూనివర్సిటీనుండి,ాన డాక్టరేట్ పట్టా పొందారు.. ప్రభుత్వ డిగ్రీ కాళాశాల లెక్చరర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి మెదక్, సిద్దిపేట డిగ్రీ కళాశాలాల్లో తెలుగు లెక్చర్ గా పనిచేశారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు కవులతోకలిసి మంజీరా రచయితల సంఘం



ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రమంతా తిరిగి తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా సభలు సమావేశాలు నిర్వహించారు. నందిని సిధారెడ్డి 50 ఏండ్ల సాహిత్య ప్రస్థానం. ఆయన సాహిత్య కృషి, కరోనా కాలం లో ఆయన రాసిన అనిమేష అనే దీర్ఘ కవిత సంపుటిని రాశారు.. ఆసమయం లో ప్రజల జీవన స్థితి గతులను ప్రతిబింబిస్తూ రాసిన ఈ సంపుటికి కేంద్ర సాహిత్య ఆకాడమీ పురస్కారం లభించింది.. నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడం పట్ల మాజీ మాజీ సీఎం కేసీఆర్ అధినేత కెసిఆర్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హర్షం ప్రకటించారు.. అభినందనలు తెలిపారు. మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరిమరసం కవులు హర్షం ప్రకటించారు.

# కల్వకుర్తి పట్టణంలో ఆస్తి పన్ను బకాయిలు త్వరగా చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్

– నోటీసులు జారీచేసిన ఆస్తిపన్నుచెల్లించని గృహాలకు వ్యాపార సముదాయలకు తాళం

కల్వకుర్తిరూరల్,మార్చ్ 16,(జనంసాక్షి): కల్వకుర్తిపట్టణ పరిధిలో ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని వారికి ముందుగా నోటీసులు జారీ చేయటం జరుగుతుంది,నోటీసులు జారీ చేసిన కూడా ఆస్తి పన్ను చెల్లించని వారిగృహాలకు లేదా వ్యాపార సముదాయమునకు తాళాలు (లాక్) వేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణ పరిధిలోని కుర్మిద్ద రోడ్డులో గల రాయల్ ఫంక్షన్ హాల్ కులాక్ వేసి సీల్ చేయడంజరిగింది అనిఅధికారులు తెలిపారు.గృహములకు సంబందించిన నీటి కుళాయి కనెక్షన్లు తొలగించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు బకాయిలు ఉన్న ఆస్తి పన్నులు వెంటనే చెల్లించాలని లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అదేవిదంగా నీటి కులాయి పన్నులు వెంటనే చెల్లించాలని, వ్యాపార సముదాయలకు ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని, పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్అధికారులు, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ షేక్ తెలిపారు.



# గద్వాలలో 17న జాబ్ మేళా



గద్వాల నడిగడ్డ,మార్చి 16 (జనం సాక్షి); జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 17వ తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐడిఓసి కాంప్లెక్స్, బీ–30/1 వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో సుమారు 200 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు వెల్లడించారు.జాబ్ మేళాలో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత మరియు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ,ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ విద్యార్హతలు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో శుభ గృహ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, పుస్తకం ఆగ్రోటెక్ లిమిటెడ్, పి.ఎం.కె.కె. గద్వాల, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్బీఐ గద్వాల వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శుభ గృహ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ , మార్కెటింగ్ మేనేజర్ పోస్టులకు హైదరాబాద్‌లో సుమారు 50 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ కార్డు నమోదు చేసుకొని జాబ్ మేళాలో హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 8374347445 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# కొత్త గ్రామంలో మౌలిక వసతుల కోసం జిల్లా కలెక్టర్‌కు వినతి




వెల్దండ మార్చి 16 (జనంసాక్షి) : వెల్దండ మండలం పరిధిలోని కొత్త గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ శారద చెన్నయ్య సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని పలు కాలనీలో సిసి రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో కాలనీలలో మురుగు నీరు పేరుకొని ఉండటం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరలోనే పరిష్కరిస్తామని, గ్రామాభివృద్ధికి సంబంధించిన పరు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు చెన్నయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తమా వీడియో కాన్ఫరెన్స్ కు రైతులు నాయకులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండల కేంద్రంలో రైతు వేదికలో రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) నాడు ఉదయం 10:00 గంటలకు వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పై అవగాహన, ప్రకృతి వ్యవసాయం (NMNF) పథకం ప్రారంభ కార్యక్రమం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిచే ప్రారంభం జరుగును. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఒక ప్రకటన తెలిపారు.



# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**- స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పాండు**

సంగారెడ్డి టౌన్ మార్చి 16 (జనం సాక్షి) : ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు , ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన గ్రామ సర్పంచ్, మండల అధ్యక్షుడు



మాగనూర్ (జనం సాక్షి): ఇందిరమ్మ ఇళ్లు ను ప్రారంభించిన సర్పంచ్. మాగనూరు మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్ దండు. జనార్ధనమ్మ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ వారు మాట్లాడుతూ తెలంగాణలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు పక్క ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఒక్క ఇంటికి ఐదు లక్షల ఆర్థిక సాయం ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు జి చక్రపాణి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరామిరెడ్డి, దండు బసవరాజ్, వాకిటి వాబయ్య, దండు. శేఖర్, అంజనేయులు, వెంకటయ్య.. లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాల చుట్టూ తిరిగిన పట్టించుకోని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

**రెండు సంవత్సరముల పైగా గడిచిన కూడా చెల్లించని నీటి సరఫరా బిల్లు**

**బిల్లులు చెల్లించలేని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు : మహిళా రైతు ఆవేదన**

కొల్చారం, మార్చి 16, (జనం సాక్షి): అవసరం ఉన్నప్పుడు ఒక మాట.. అవసరం తీరాక ఒక మాట.... దీనిని ఆచరిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు. కుల్చారం మండలంలోని సీతారాం తండా కు చెందిన మాలావత్ పెంటమ్మ బోరు నుండి నీటిని ట్యాంకులోనికి సరఫరా చేయడానికి గాను అప్పటి గ్రామపంచాయతీ కార్యదర్శి సదాశివుడు మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ లు మలావత్ పెంటమ్మ తో వాటర్ ట్యాంక్ లోనికి నీటిని సరఫరా చేసినందుకుగాను నెలకు 6000 రూపాయలు ప్రతి నెల చెల్లించగలము అని మహిళా రైతుతో ఒప్పందం చేసుకున్నారు. 8 నెలలు మహిళా రైతు బోరు నుండి నీటి సరఫరా చేయించుకొని ఇందులో రెండు నెలల బిల్లు చెల్లించారు. ఆరు నెలల బిల్లు చెల్లించవలసి ఉండగా మహిళా రైతు రెండు సంవత్సరములు పైగా కాళ్ళ చెప్పులు అరిగేలా తిరిగిన కూడా అధికారులు బిల్లు చెల్లించలేకపోవు చున్నారని మహిళా రైతు మాలావత్ పెంటమ్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి 36000 రూపాయలు బిల్లు చెల్లించాలని మాలావత్ పెంటమ్మ అధికారులను వేడుకొనుచున్నారు.

## డబుల్ బెడ్రూంలను వేంటనే పంపిణీ చేయాలి



జనం సాక్షి మార్చి 16 నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని పేదలకు డబుల్ బెడ్రూం పంపిణీ చేయాలని జనసేన పార్టీ నాయకులు శాఖమురి యాదగిరి హోళియదాసరి అన్నారు సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో బిఆర్ఎస్ హయాంలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూంలు ఇప్పటికీ వృధాగా పడి ఉన్నాయని, వాటిని వెంటనే పేదలకు పంపిణీ చేయాలని నర్సాపూర్ జనసేన పార్టీ నాయకులు శాఖమూరి యాదగిరి హోళియదాసరి స్థానిక నర్సాపూర్ ఆర్డిఓ పి.రామకృష్ణ గారికి కు వినతి పత్రం అందజేశారు అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు సొంతింటి కల నిజం చేయాలన్న సంకల్పంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని అవి ఇప్పటికీ వృధాగానే పడి ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అర్హులైన పేదలను గుర్తించి తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నవీన్, మణిదీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్‌పై దాడి... డీఎస్పీకి ఫిర్యాదు




వనపర్తి బ్యూరో మార్చి 16 జనం సాక్షి వాహన ప్రమాదంపై స్పందించిన, దాసరాజు ప్రవీణును స్టేషన్ కు పిలిపించి, దాడి చేసిన ఘటనపై డిఎస్పి వెంకటేశ్వరరావు కి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ గత శనివారం వనపర్తి పట్టణం స్వామి వివేకానంద చౌరస్తాలో, జరిగిన వాహన ప్రమాదంపై స్పందించిన, బిజెపి నాయకుడు దాసరాజు ప్రవీణ్ ను పోలీసులు, పోలీస్ స్టేషన్ కు పిలిపించి నిర్బంధించి, తీవ్రంగా కొట్టడంతో గత మూడు రోజులుగా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న దాసరాజు ప్రవీణ్ ను పరామర్శించిన, బిజెపి నాయకులు డిఎస్పి వెంకటేశ్వరరావు ని కలిసి, వాహన ప్రమాదంపై బాధ్యత గల పౌరుడిగా, బిజెపి నాయకుడిగా స్పందించిన దాసరాజు ప్రవీణ్ ను పట్టణ ఎస్సై హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్రబాబు, రెండవ ఎస్సై శశిధర్లు, కలిసి తీవ్రంగా కొట్టడం జరిగిందని, వాహన ప్రమాదం పై బాధ్యతగల నాయకుడిగా స్పందించిన దాసరాజు ప్రవీణ్ పొరపాటున అన్ పార్లమెంట్ వ్యాఖ్యలు చేసి ఉంటే కేసులు చేసి రిమాండ్ విధించాలని, లేదా మందలించి పంపాలనీ, ఉద్దేశపూర్వకంగా పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్ మిగతా ఎస్ఐలతో కలిసి దాడి చేశారని, జరిగిన ఘటనపై డిపార్ట్మెంటల్ విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని, బాధితుడు దాసరాజు ప్రవీణ్ తల్లి దాసరాజు నాగమ్మ ఫిర్యాదు చేశారు, దీనికి స్పందించిన డిఎస్పి వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ బాధ్యతగల పౌరుడిగా, ప్రతిస్పందించిన దాసరాజు వ్యాఖ్యలు,ఎస్ఐల ఘటనపై పూర్తిగా శాఖ పరమైన విచారణ చేయిస్తామని, ముందుగా బాధితుడు దాసరాజు ప్రవీణ్ కు మెరుగైన వైద్యం చేయించాలని సూచించారు.డిఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేసిన వారిలో, బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ,రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్. లోకనాథ్ రెడ్డి ,మెంటేపల్లీ పురుషోత్తం రెడ్డి, కేతూరి బుడ్డన్న, పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, బండారు కుమారస్వామి, రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## పాఠశాలకు సీసీ కెమెరాలు

**- అందజేసిన గ్రామ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్**



వెల్దండ మార్చి 16 ( జనంసాక్షి ) :
నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ సర్పంచ్ గున్నేళ్ళ శ్రీనివాసులు సోమవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల పాఠశాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు సమయపాలన పాటించే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులలో ఉత్తమ క్రమశిక్షణ పెంపొందించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోదా ప్రేమ్ కుమార్, మల్లేష్, శ్రీను, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు కిషన్ రావు, మురళీ మనోహర్, జైపాల్, సురేష్ ,జనార్ధన్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో డిఎల్పిఓ విచారణ



శివ్వంపేట మార్చి 16 జనంసాక్షి : తూప్రాన్ డిఎల్పిఓ యాదయ్య శివ్వంపేట మండలం గూడూరులో ఒకటవ వార్డులో పోటీ చేసిన అభ్యర్థి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించి సోమవారం గూడూరు గ్రామ పంచాయతీ లో విచారణ చేపట్టారు. ఈ డిఎల్పిఓ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో బీఆర్ఎస్ తరపున శ్రీకాంత్ పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ తరపున యాదగిరి యాదవ్ పోటీ చేసి గెలుపొందాడు. అయితే, యాదగిరి యాదవ్ సివిల్ కాంట్రాక్టర్ గా విధులు నిర్వహిస్తూనే గూడూరు గ్రామ పంచాయతీకి ఒకటో వార్డు సభ్యునిగా పోటీ చేశాడు. దీంతో ఓటమి చెందిన అభ్యర్థి శ్రీకాంత్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న యాదగిరి యాదవ్ ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఇదే విషయమై డిఎల్పిఓ యాదయ్య వివరణ కోరగా గూడూరు ఒకటవ వార్డు సభ్యుని గా గెలుపొంది యాదయ్య యాదవ్ పై విచారణ కొనసాగుతుందని, పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎల్పీవో తెలిపారు. ఈ విచారణ సమయంలో అక్కడ ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏఈపిఆర్ భాస్కరరావు, సర్పంచ్ నరసయ్య, తదితరులు ఉన్నారు.